www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 180, శనివారం 1-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠా సభ్యుల అరెస్ట్



3 లో..

ప్రాణాలకు తెగించి.. 40 మందికి ప్రాణదానం!




4వ పేజీల్లో

# టామ్‌కాంకు కొత్త బాధ్యతలు

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం దృష్టి

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జులై 31:**

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెపకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు

పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి

3,15,614 కోట్ల రూపాయలు

4.5 లక్షల కోట్ల పథకాలకు...కేంద్ర మంత్రివర్గం ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 31:**

కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ-లోటింగ్ సోలార్ ప్యాసెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని ..మిగతా 2లో



బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే

## పెద్ది కన్నుమూత

వరంగల్‌లోని స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు

హాజరైన కేటీఆర్, హరీష్ రావు బిఆర్ఎస్ నేతలు

**వరంగల్ జులై 31 :**

తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..మిగతా 2లో

## జూరాలకు పర్యాటకుల శోభ





**గద్వాల్ల , జూలై 31:**

జూరాల ప్రాజెక్టుకు పర్యాటకుల శోభ సంతరించుకుంది. ప్రాజెక్టుకు ఎక్కడ చూసినా పర్యాటకులే కనిపించారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తుండటంతో జలకళను సంతరించుకుంది. జూరాల గేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేయడంతో కృష్ణమ్మ అందలాను తిలికించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. దీంతో ప్రాజెక్టుకు వచ్చి సందడి చేస్తున్నారు.కొందరు జూరాల అందాలను తమ సెల్ ఫోన్ లో బందించారు. కొందరు నీటి అంచునకు వెళ్లి సెల్ఫీల మోజులో పడారు. జూరాల ప్రాజెక్టు పరిసరాలలో సందర్శకుల తాకిడి పెరిగి వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పర్యాటకులు డ్యాం పై నే తమ వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అమరచింత, ధరూర్ పోలీసులు జూరాల పై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

**గద్వాల , జూలై 31:**

కర్ణాటక జలాశయాల నుంచి దిగువకు వరద నీటిని విడుదల చేయడంతో జూరాల ప్రాజెక్టుకు వరదప్రవాహం క్రమంగా పెరుగుతోంది జూరాల ప్రాజెక్టుకు వస్తున్న వరద ప్రవాహంతో జూరాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తోంది. శుక్రవారం సాయంత్రానిలి జూరాల ప్రాజెక్టుకు 1.22లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. వరద నీటిని నియంత్రించేందుకు ప్రాజెక్టు అధికారులు డ్యాం 24 గేట్లు ఎత్తి దిగువకు 95,592 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో కృష్ణమ్మ శ్రీశైలానికి పరవళ్లు తొక్కుతూ పరుగులుతీస్తోంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 317.69 మీటర్లుగా ఉంది. అలాగే ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగ 8.011 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జల విద్యుత్ ఉత్పత్తితో 35 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు మీద ఆదారపడిన నెట్టెంపాడు, కోయిల్ సాగర్, భీమ ఎత్తిపోతలకు, కుడి, ఎడమ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు.

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ..

## మరోసారి గడువు పొడిగింపు

ఆగస్టు 10 వరకు ఇంటింటి పరిశీలనకు అవకాశం

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో నెమ్మదిగా సాగుతున్న సర్వే

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77 శాతం ప్రక్రియ పూర్తి




**హైదరాబాద్, జులై 31:**

తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇంటింటి పరిశీలన గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. వాస్తవానికి ఆగస్టు 3తో ముగియాల్సిన ఈ గడువును ఆగస్టు 10 వరకు పొడిగిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77.12 శాతం సర్వే పూర్తయినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. అయితే, హైదరాబాద్ (56.31 శాతం), రంగారెడ్డి (63.43 శాతం), మేడ్చల్-మల్కాజ్‌గిరి (61.37 శాతం) వంటి కీలక జిల్లాల్లో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటంతో గడువును పెంచాల్సి వచ్చింది. ఈ సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి, ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సరిచూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్లను నిర్ధారించడం, నకిలీ ఓట్లను గుర్తించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం వంటి పనులను చేపడుతున్నారు. ఓటర్ల జాబితా సవరణకు తొలుత జూలై 24ను తేది గడువుగా నిర్ణయించగా, దానిని ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా మరో వారం గడువు పెంచుతూ ఆగస్టు 10 వరకు అవకాశం కల్పించారు.



## భారత్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న సమావేశం

**న్యూఢిల్లీ, జులై 31 :**

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్ పర్యటనకు రాబోతున్నారు. సెప్టెంబర్‌లో భారత్‌లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌కు భారత్ ఆహ్వానం పంపింది. అయితే భారత్ పర్యటనకు జిన్‌పింగ్ సిద్ధంగా ఉన్నట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. గల్వాన్ ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రిక్స కూటమికి ఈ ఏడాది భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. బ్రిక్స అధ్యక్ష బాధ్యతలకు ..మిగతా 2లో

# విద్యార్థుల ముసుగులో అసాంఘీకశక్తుల దాడి



### మీ నిరసనలు సరే..మా సంగతేంటి?

### దాడిలో గాయపడ్డ పోలీస్ కుటుంబాల ఆందోళన

### తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్

**న్యూఢిల్లీ,జులై31:**

జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు న్యాయం కోసం డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆందోళనకారులు.. రాళ్లురువ్వడం సహా చెప్పులతో దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. దేశ రాజధాని దిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళనల సమయంలో ఎంతో మంది పోలీసులు గాయపడినా.. వారి గురించి ప్రజలకు పట్టట్లేదని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నిరసనల్లో గాయపడిన కొంతమంది పోలీసుల కుటుంబసభ్యులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. నాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ తమకు కూడా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. 'మా నాన్న యూనిఫాం రక్తంతో తడిసిపోయింది' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనల సమయంలో ఆయన తలకు తీవ్ర గాయమైందని, నాలుగు కుట్లు కూడా పడినట్టు చెప్పుకొచ్చారు. తన తండ్రిని ఆ పరిస్థితుల్లో చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యానని వాపోయారు. నిరసనల సమయంలో గుంపులో కొందరు అసాంఘిక శక్తులు కలిసిపోయి మూకుమ్మడిగా రాళ్ల దాడికి దిగారని తన తండ్రి చెప్పినట్లు కుమారుడు వివరించారు. పోలీసులు స్పందించే అవకాశం లేకుండా వరుస దాడులు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది.. నిరసనకారుల దాడులకు గురయ్యారని, గాయపడిన వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేను దిల్లీ యూనివర్సిటీలో చదువుతున్నా. మా నాన్న 15 ఏళ్ల పాటు నేవీలో మెరైన్ కమాండోగా సేవలందించారు. ఇప్పుడు దిల్లీ పోలీసు విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో నాన్న ప్రధాన వేదిక అయిన జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహించారు. ప్రతి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత.. నిరసనల గురించి మాకు చెప్పేవారు. విద్యార్థుల ముసుగులో కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆందోళనల్లో చేరారని అన్నారు. ఆందోళనల సమయంలో మా నాన్నను కొంతమంది లాగి.. మూక దాడికి యత్నించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు నాలుగు గంటల పాటు నాన్న స్పృహలో లేరు. ఇంటికి తీసుకొచ్చేటప్పుడు ఆయన యూనిఫామ్ అంతా రక్తంతో తడిసిపోయింది. అలాంటి రోజు మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఈ ఘటన తర్వాత నేను సోషల్ మీడియా తెరవగా.. మా నాన్ననే నేరస్థుడిగా నిందిస్తున్నారు. ఆయనపై దాడి చేసిన వారే.. న్యాయం కావాలంటూ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. మాకూ న్యాయం జరగాల్సిందే. అందుకే గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంలో పిటిషన్ వేశాం అని ఓ ఎస్సై కుమార్తె మీడియా ముందు తన ఆవేదనను పంచుకున్నారు. నా భర్త దిల్లీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్. 33 ఏళ్లుగా పోలీసు శాఖలో ఉన్నారు. ఆందోళనల సమయంలో ఆయనపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చెప్పులు.. ఏది దొరికితే దాంతో కొట్టారని ఆయన చెప్పారు. రాళ్ల దాడికి ఆయన పెట్టుకున్న హెల్మెట్ విరిగిపోయింది. ఈ నిరసనల తర్వాత ఎక్కడ చూసినా.. ఆందోళనకారులను పోలీసులు కొట్టారనే వార్తలే కన్పిస్తున్నాయి. కానీ, నాణెళినికి మరోవైపు కూడా ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రజల కోసం సేవలందిస్తున్న వారి ఆవేదనను దేశమంతా వినాలని ఓ అసిస్టెంట్ ఎస్సై భార్య సీమా భావోద్వేగానికి గురయ్యారు. మా తాత బీఎస్ఎఫ్‌లో పని చేశారు. 1971 యుద్ధంలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నాన్న పోలీసు శాఖలో చేరి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆందోళనల సమయంలో బారికేడ్ల వద్ద విధులు నిర్వహిం చారు. ఉన్నట్టుండి తమపై ఆందోళనకారులు రాళ్లు విసిరారని నాన్న చెప్పారు. సీనియర్ అధికారులను రక్షించే క్రమంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. నాలుగు కుట్లు పడ్డాయ్. నేనూ విద్యార్థినే. విద్యార్థుల పట్ల నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. ఈ నిరసనల్లో రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని మరో పోలీసు కుమారుడు మీడియాకు తెలిపారు.



### బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే

# పెద్ది కన్నుమూత

**మొదటి పేజీ తరువాయి...**

ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఏల్కతుర్తిలో జరిగిన టీఆర్ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది. అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి పోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.


# ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

### ఆగస్ట్ చివరలో నిర్మాణ్యాలకు శ్రీకారం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, జులై 31:**

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.



# ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

### మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు

### పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

**హైదరాబాద్, జులై 31 :**

భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఏఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఏఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్,



ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ మీడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? ఎ÷–లాట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను పిలిపించి, ఎ÷–లాట్‌ఫామ్‌లలో ంఎ స్కామ్‌లు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్‌ను గుర్తించి తొలగించే పక్రియపై వివరణ కోరారు. దీనిపై స్పందించిన మెటా ప్రతినిధులు అధికారుల ముందు హాజరై, తమ వద్ద ఉన్న కంటెంట్ మోడరేషన్ విధానాలు, నిబంధనల వివరాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ విచారణ ప్రాథమిక దశలోనే ఉందని పోలీసులు స్పష్టం చేశారు. డిజిటల్ ఆధారాల ప్రకారమే అన్ని ఆరోపణలను పరిశీలిస్తామని, ప్రస్తుతం ఎవరిపై నేరం రుజువు కాలేదని, దర్యాప్తు ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

# విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

### లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు

**న్యూయార్క్,జులై31:**

అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1–బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్–1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. 2024 నాటి రికార్డుల



ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1–బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

# భారత్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

**మొదటి పేజీ తరువాయి...**

చైనా మద్దతు ప్రకటించిన నేపథ్యంలో జిన్‌పింగ్ ఢిల్లీలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని ఈ పరిణామాలపై అవగాహన ఉన్న వర్గాలు తెలిపినట్లు సమాచారం. అయితే జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు చైనా లేదా భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ బ్రిక్స సదస్సుకు హాజరు కావాలని చైనా అధ్యక్షుడికి భారత్ ఇప్పటికే అధికారిక ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, దేశాల మధ్య సహకారానికి బ్రిక్స్ ఒక ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. బ్రిక్స్ సహకారానికి చైనా అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని తెలిపారు.

ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్. శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చైనా పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి జిన్‌పింగ్ హాజరుపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఆయన చేపట్టే తొలి భారత పర్యటనగా ఇది నిలవనుంది. చివరిసారిగా జిన్‌పింగ్ 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో తమిళనాడులోని మామల్లపురంలో ప్రధాని మోడీతో రెండో అనధికారిక శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. అనంతరం 2020లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవ డంతో భారత్–చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరోవైపు ప్రధాని మోడీ 2025లో చైనాలో పర్యటించారు. టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. బ్రిక్స శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా భారత్‌కు వచ్చే అవకాశం ఉందని క్రెమ్లిన్ ఇప్పటికే ధ్రువీకరించింది. బ్రిక్స్ సభ్యదేశమైన ఇరాన్ కూడా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఇరాన్ నుంచి ఏ స్థాయి ప్రతినిధి బృందం హాజరవుతుందన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా బంగ్లాదేశ్ కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో అత్యున్నత స్థాయిలో పాల్గొనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరు కావాలని బంగ్లాదేశ్ ప్రధానికి ప్రధాని మోడీ ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ ఆహ్వానాన్ని ప్రస్తుతం సమీ క్షిస్తున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రహ్మాన్ బుధవారం తెలిపారు. బ్రిక్స్ కూటమిలో తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్నాయి. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ దేశాలు బ్రిక్స్ లో చేరాయి. 2025లో ఇండోనేషియా కూడా కూటమిలో సభ్యత్వం పొందింది. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తుండటంతో సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న శిఖరాగ్ర సమావేశంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

# అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠా సభ్యుల అరెస్ట్

**-- పలుమార్లు రెక్కీ నిర్వహించి గృహచోరీలకు పాల్పడిన నిందితుల వ్యవహారం వెలుగులోకి.**

**ఖమ్మం ప్రతినిధి ,జులై 31 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో 18-06-2025న నమోదైన క్రైమ్ నెం.104/2025 గృహచోరీ కేసును ఏన్కూరు పోలీసులు ఛేదించారు. ఈ కేసులో జల్లేపల్లి వెంకటేశ్వరరావు ఏ వెంకీ మరియు గాదె నాగరాజులను అరెస్ట్ చేసి విచారించగా, సాంకేతిక ఆధారాలు మరియు దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాల ద్వారా అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఏన్కూరు గ్రామానికి చెందిన గాదె నాగరాజు ఏన్కూర్ మండలం జన్నారం గ్రామానికి చెందిన తన బాబాయి గాదె రామారావుతో ఆస్తి వివాదం ఉండటంతో, అతని ఇంటిలో నగదు, బంగారు ఆభరణాలు మరియు ఆస్తి పత్రాలు ఉన్నాయని భావించి, వాటిని దొంగిలించేందుకు కుట్ర పన్నాడు. హుజూర్‌నగర్ సబ్‌జైలులో ఉన్న సమయంలో పరిచయమైన చల్ల ఏ చిల్లరి సురేష్, జల్లేపల్లి వెంకటేశ్వరరావు ఏ వెంకీ మరియు ఖాజా నాగ వీర భాస్కరరావు ఏ భాస్కర్లకు ఈ విషయం చెప్పి, తన బాబాయి ఇంటిలో దొంగతనం చేయాలని ప్రోత్సహించాడు. 17-06-2025న నిందితులు గుంటూరు నుండి ఏన్కూరుకు వచ్చి ముందుగా గాదె రామారావు ఇంటిని లక్ష్యంగా చేసుకున్నారు. అయితే ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండటంతో దొంగతనం చేయలేకపోయారు. అనంతరం సమీపంలో తాళం వేసి ఉన్న అన్నదేవర రాధమ్మ ఇంటిని గమనించి, తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి నగదు రూ.1,10,000/-తో పాటు బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. అనంతరం గ్రామ శివారులో సొత్తును పంచుకొని నగదును వాటాలుగా పంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయితే తమ అసలు లక్ష్యమైన గాదె రామారావు ఇంటిలో దొంగతనం చేయాలనే ప్రయత్నాన్ని నిందితులు అక్కడితో ఆపలేదు. 29-06-2025న మరోసారి ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారు. కానీ ఇంటి వద్ద ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో దొంగతనం చేయకుండా వెనుదిరిగారు. 22-01-2026న మళ్లీ గుంటూరు నుండి ఏన్కూరుకు వస్తున్న మార్గంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెంలో తాళం వేసి ఉన్న ఒక ఇంటిలో దొంగతనం చేసి బంగారు చంద్రహారం, వెండి పట్టీలు అపహరించారు. అనంతరం ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద మరోసారి రెక్కీ నిర్వహించినప్పటికీ ఇంటి పరిసరాల్లో ప్రజలు ఉండటంతో తమ ప్రణాళికను అమలు చేయలేక తిరిగి వెళ్లిపోయారు. 04-02-2026న మరోసారి ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద పరిస్థితులను పరిశీలించారు. అయితే ఆ రోజు కూడా అనుకూల పరిస్థితులు లేకపోవడంతో దొంగతనం చేయకుండా వెనుదిరిగారు. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో కనిపించిన తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతాల్లో గృహచోరీలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారు. దర్యాప్తులో నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక గృహచోరీ కేసులకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాకు చెందినవారని, దొంగిలించిన బంగారు ఆభరణాలను గాదె వెంకట్ రెడ్డి ద్వారా విక్రయించేందుకు ప్రయత్నించారు. ఈ కేసులో నిందితులు వ్యవస్థీకృత నేర ముఠాగా పనిచేసినట్లు తేలడంతో లిభారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 111 **(Organised Crime)**ను కూడా చేర్చడం జరిగింది. ప్రస్తుతం జల్లేపల్లి వెంకటేశ్వరరావు ఏ వెంకీ మరియు గాదె నాగరాజులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, చల్ల ఏ చిల్లరి సురేష్ పీడీ చట్టం కింద జైలులో ఉన్నాడు. ఖాజా నాగ వీర భాస్కరరావు ఏ భాస్కర్ మరియు గాదె వెంకట్ రెడ్డి పరారీలో ఉండగా, వారి అరెస్టు మరియు మిగిలిన చోరీ సొత్తు స్వాధీనం కోసం దర్యాప్తు కొనసాగుతోంది.

**- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ముఖ్యాంశాలు**

దర్యాప్తులో నిందితులు అత్యంత ప్రమాదకరమైన అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠాకు చెందిన వారని వెల్లడైంది.

జల్లేపల్లి వెంకటేశ్వరరావు ఏ వెంకీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 23కు పైగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. ఇతనిపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ కూడా కొనసాగుతోంది. గృహచోరీలు, దొంగతనాలు మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతూ, పలుమార్లు అరెస్టై జైలుకు వెళ్లినప్పటికీ తన నేర కార్యకలాపాలను కొనసాగిస్తున్న అలవాటైన నేరస్థుడిగా దర్యాప్తులో తేలింది. చల్ల ఏ చిల్లరి సురేష్ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 35కు పైగా గృహచోరీ, దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. ప్రస్తుతం ఇతను రాజమండ్రి సెంట్రల్ జైలులో పీడీ **(Preventive Detention)** చట్టం కింద నిర్బంధంలో ఉన్నాడు. ఇతను అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠాలో కీలక సభ్యుడిగా, అనేక జిల్లాల్లో వరుసగా గృహచోరీలకు పాల్పడిన ప్రమాదకర నేరస్థుడిగా ఉన్నాడు. దర్యాప్తులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏన్కూరు గ్రామానికి చెందిన గాదె నాగరాజు తన బాబాయి గాదె రామారావు ఇంటిలో దొంగతనం చేయించేందుకు ఇలాంటి అత్యంత ప్రమాదకరమైన, అలవాటైన అంతర్రాష్ట్ర నేరస్థులను స్వయంగా సంప్రదించి ఏన్కూరుకు పిలిపించాడు. తన వ్యక్తిగత ఆస్తి వివాదాన్ని పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో పలుమార్లు రెక్కీ నిర్వహింపజేసి, దొంగతనం చేయించేందుకు కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. గాదె రామారావు ఇంటిలో 17-06-2025, 29-06-2025, 22-01-2026 మరియు 04-02-2026 తేదీల్లో పలుమార్లు దొంగతనం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండటం లేదా పరిసరాల్లో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రతిసారి వారి ప్రయత్నం విఫలమైంది. తమ లక్ష్యాన్ని సాధించలేకపోయిన నిందితులు, అవకాశం చూసి సమీపంలోని తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా ఎంచుకుని గృహచోరీకి పాల్పడ్డారు. నిందితుల గత నేర చరిత్ర, వారి నిర్వహణ విధానం, రాష్ట్రాల మధ్య సంచరిస్తూ నేరాలు చేయడం, సంఘటితంగా పనిచేయడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసులో లిభారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 111 (రాతీస్త్రుఅఱంవస జతీఅఎవ)లిను కూడా చేర్చడం జరిగింది. దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రజలకు ూనూ శ్రీమతి ఎన్. సంధ్య పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తలుపులు, కిటికీలు సక్రమంగా మూసి ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ఇళ్లను ఎక్కువ రోజుల పాటు మూసి ఉంచాల్సి వస్తే సమీప బంధువులు లేదా పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, వీలైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే ఆస్తి నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రబాబు, పోలీస్ కానిస్టేబుళ్లు రవి, శంకర్ మరియు వినయ్ సాంకేతిక ఆధారాల సేకరణ, నిందితుల గుర్తింపు, గాలింపు చర్యలు, దర్యాప్తు నిర్వహణ మరియు అరెస్టు ప్రక్రియలో విశేష కృషి చేసి సహకరించినట్లు ూనూ శ్రీమతి ఎన్. సంధ్య తెలిపారు.



# నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

**ఖమ్మం ప్రతినిధి, జులై 31 (భద్రాద్రి న్యూస్):** వేమ్సూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ రూ.500 నోట్లను అసలైనవిగా చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు ఛేదించి, ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ నెల 21వ తేదీన కందుకూరు గ్రామానికి చెందిన ఓ కిరాణా వ్యాపారిని మోసం చేసి, రూ.18,000 నగదు ఇచ్చి అదే మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా తమ ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. అనంతరం ఆ నగదులో 18 నకిలీ రూ.500 నోట్లు ఉన్నట్లు బ్యాంకు అధికారులు గుర్తించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఎతీ.అబఎ 138/26 బ/o 79, 318(4), 61(1) తీ/ష 3o5) దీచీూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితులను గుర్తించి, 30-07-2026న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.నకిలీ నోట్ల సరఫరా అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన తీవ్రమైన నేరం కావున, ఇట్టి కేసును ఖమ్మం కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ సీరియస్ గా తీసుకొని, వారి పర్యవేక్షణలో విచారణ చేయగా, విచారణలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న నిందితుడు అయిన కామవరపు కోటకు చెందిన మారం రమేష్ అతని తమ్ముడు మారం మహేష్ మరియు ద్వారకతిరుమల మండలం వెంకట కృష్ణాపురం గ్రామానికి చెందిన సార్నాలా రవీంద్రలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈజీ మని సంపాదించుట గురించి జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాసరి ప్రమోద్ మరియు మిరియాల చెందు ను సంప్రదించగా వారు తమకు పరిచయమైన దొంగ నోట్లు చలామణి చేసే చింతలపూడి మండలం ఊట సముద్రం గ్రామానికి చెందిన జుజ్జవరపు రవిని పరిచయం చేసినారు. రవి మారం ,రమేష్ , రవీంద్ర వద్ద నుండి ఒక లక్ష రూపాయల ఒరిజినల్ నోట్లను తీసుకొని అందుకు బదులుగా రెండు లక్షల పదివేలు రూపాయలు 500రూపాయలు నకిలీ నోట్లను ఇవ్వగా ముగ్గురు నిందితులు సత్తుపల్లి వేంసూరు మరియు ఆంధ్ర ఏరియాలో వాటిని ఒరిజినల్ నోట్లతో కలిపి చలామణి చేసినారు. ఇట్టి క్రమంలో మారం రమేష్ రూపాయలు 9,000 నకిలీ నోట్లు రూపాయలు 9000 ఒరిజినల్ నోట్లను కందుకూరు గ్రామానికి చెందిన కొప్పుల నాగిరెడ్డి అనే కిరాణా వ్యాపారికి ఇవ్వగా అతను అట్టి నోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసే క్రమంలో బ్యాంకు అధికారులు నకిలీవని గుర్తించడంతో అతను వేంసూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై కవిత కేసు నమోదు చేయగా తదుపరి కేసు విచారణ సిఐ సత్తుపల్లి ( ఆర్ ) ఎం. ఎల్ ముక్తి లింగయ్య చేపట్టి, సాంకేతిక ఆధారాలతో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన 7 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్ మరియు 59 నకిలీ 500/- రూపాయల నోట్లు ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన జుజ్జునూరి రవి గతంలో నకిలీ కరెన్సీ నోట్లను సరఫరా చేయుచుండగా మంచిర్యాల జిల్లా లక్షట్ పేట పోలీస్ స్టేషన్ నందు అరెస్ట్ అయి బెయిల్ పై బయటకి వచ్చినాడు. అయినా అతను ప్రవర్తన మార్చుకోకుండా, మరొక ప్రధాన నిందితుడైన కాకినాడ యందు చెందిన వైద్యుడుగా చలామణి అవుతూ రెండు వైద్యశాలలు నిర్వహిస్తున్న కొవ్వూరి వినోద్ సతీష్ కుమార్ రెడ్డి కి రూ 50,000/- రూపాయలు అసలైన నోట్ల ను ఇచ్చి అతని వద్ద నుండి రూ 2,10,000/- నకిలీ నోట్లను తీసుకొని మిగతా మిగతా నిందితులకు ఇచ్చినాడు. కొవ్వూరి వినోద్ సతీష్ కుమార్ రెడ్డి గతంలో హైదరాబాద్ సిటీ యందు దొంగ నోట్లు చలామణి చేయుచుండగా, సైబరాబాద్ కమిషనరేట్ లోని రాయదుర్గం పోలీసు వారు అతని అరెస్టు చేసి జైలుకు పంపారు. అయినా అతను ప్రవర్తన మార్చుకోకుండా ఈ దొంగ నోట్లను సరఫరా చేయుచున్నాడు.నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



## అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి ,జులై 31 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం నగర కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్‌లిను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బచ్చు విజయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, ప్లాంట్‌లోని మోటార్లను ఆన్ చేసి తాగునీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించడం అ భి నం ద నీ య ం వ ు ని పేర్కొన్నారు.అనంతరం షేక్ మదర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, నాయకులు చిలుమూరు కోటి , సద్దాం షేక్, మాటేటి కిరణ్, ఎండి.ఫయజ్ , హెచ్. ప్రసాద్, హెచ్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు బి ఎస్ ఎన్ రెడ్డి, మెడబోయిన.పెద్ద మల్లేశం, కాత్రాల దినేష్, మెడబోయిన .ఉపేందర్, కొచ్చర్ల. రాజు, కోట్నాల. ఉపేంద్ర చారి, కొట్టే .నాగేంద్రబాబు, వంగర కొండల్,గాజుల .అనిల్, తోట. సుధాకర్, గెలవయ్య , తంగిల్లపల్లి శ్రీనివాస్ తీగల సతీష్ గౌడ్, మిర్యాల రమేష్, కొల్లేరీ. సురేష్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## తండ్రి అనుమానాస్పద మృతి..

### - న్యాయం చేయాలని పెద్ద కొడుకు డిమాండ్



**కోదాడ (అనంతగిరి )జూలై 31(భద్రాద్రి న్యూస్ ):** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఆస్తి తగాదాలు కలకలం రేపాయి. కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తన తండ్రి పేరు మీద ఉన్న భూమిని చిన్న కొడుకు కుటుంబానికి రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంపై పెద్ద కొడుకు బుడిగ వెంకటేశ్వర్లు న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఈ వివాదాల నడుమ చిన్న కొడుకు ఇంట్లో శతవృద్ధుడు బుడిగ భద్రయ్య (101) బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తండ్రి మృతిపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పెద్ద కొడుకు వెంకటేశ్వర్లు ధైర్యంగా అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు స్పందించి మృతదేహానికి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే, తండ్రి మృతిపై సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలని, ఆస్తి వివాదాలు కొలిక్కి వచ్చే వరకు దహన సంస్కారాలు ఆపాలని వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పట్టుబట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో కమలాకర్, ఎస్ఐ ఏడుకొండలు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, న్యాయం జరిగే వరకు అంత్యక్రియలు నిర్వహించేది లేదని వారు అడ్డుకోవడంతో తాత్కాలికంగా దహన సంస్కారాలు నిలిచిపోయాయి.

## తాటి సురేష్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా కోమరి కృష్ణ సన్మానం



**సుజాతనగర్, జులై 31 (భద్రాద్రి న్యూస్):** పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ లో గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా తను అమూల్యమైన సేవలందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవితకు బాటలు వేసి నేడు పదవీ విరమణ చేసిన సందర్భముగా మాజీ స్కూల్ చైర్మన్ కోమరి కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపే ఘనంగా సన్మానించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, జూలై 31 (భద్రాద్రిన్యూస్ ):** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన వారు..

సయ్యద్ అమీర్ అలీ, ఎస్సై వి.హనుమంతరావు, ఏఎస్ఐ జి. చిన్నప్ప, ఏఎస్ఐ టి.ప్రసాదరావు, ఎఎస్ఐ ఎన్. జయబాబు, ఏఎస్ఐ కె. దాతురామ్, హెచ్‌సి జె. జానయ్య, హెచ్‌సి యండి. అబ్దుల్ ఘనీ పాషా, హెచ్‌సి పి. శ్రీనివాస్ రావు (హోంగార్డ్) కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, ఖమ్మం జిల్లా హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు జజ 21 ఈ. వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి. రమేష్ పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం ప్రతినిధి, జూలై 31 (భద్రాద్రిన్యూస్ ):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నర్సంపేటలోని ఆయన నివాసానికి వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గత శాసనసభలో తాము కలిసి పనిచేశామని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. పెద్ది ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం ప్రతినిధి, జూలై 31 (భద్రాద్రిన్యూస్ ):** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విశిష్ట పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా, పార్టీ నాయకుడిగా ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం బీఆర్ఎస్ శ్రేణులకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన మరణం పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



## ఉద్యోగ విరమణ అభినందన సభ

**ఖమ్మం ప్రతినిధి, జూలై 31 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా ఉపాధి , శిక్షణ కార్యాలయం నందు చుంచుల నాగరాజు ఖమ్మం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసు నందు డ్రైవర్ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై పెద్దలు ఖమ్మం జిల్లా ఉపాధి అధికారి ఎన్ మాధవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి అధికారి కే శ్రీరామ్ రిటైర్డ్ జిల్లా ఉపాధి అధికారి దేవేందర్,మరియు జూనియర్ ఉపాధి అధికారి నాగమణి మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది మరియు వివిధ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది చెప్పు. చెప్పు చుంచల నాగరాజు కి ఉద్యోగ విరమణ ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారులు మాట్లాడుతూ ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆనందంతో కుటుంబ సమేతంగా సుఖశాంతాలు కలిగి ఉండాలని మనసారా కోరుకుంటున్నామని మీ సేవలు చిరస్మనీయమని మీ భవిష్యత్తు జీవితముచాలా ఆనందం గడపాలని ఆకాంక్షిస్తూ నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎండి హకిశీ టీ పంతులు మరియు బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# అమ్మ'కు బోనం... రైతన్నకు భరోసా!

**- వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ముత్యాలమ్మకు మహిళల ప్రత్యేక మొక్కులు**

**- బ్రాహ్మణపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా బోనాల వేడుకలు**



**మధిర ఆర్సీ,(భద్రాద్రి న్యూస్):- జూలై 31:** పచ్చని పంటలతో పొలాలు కళకళలాడాలని... రైతు ఇంట ఆనందం వెల్లివిరియాలని... గ్రామంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుతూ బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెద్దపోలు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. గత 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజల ఆరాధ్యదైవంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విరివిగా వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టాలు తొలగి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని వేడుకున్నారు. డప్పుల చప్పుళ్లు, హారతులు, జైజై ధ్వనుల మధ్య సాగిన బోనాల ఊరేగింపు గ్రామస్థులను ఆకట్టుకుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. గ్రామ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచలో దొంగల హల్ చల్



**పాల్వంచ, జులై 31 (భద్రాద్రి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచలో గురువారం రాత్రి దొంగలు హల్చల్ సృష్టించారు. పాత పాల్వంచ ప్రధాన రహదారిలో గల ఒక ఇంట్లో ఉన్న ద్విచక్ర వాహనాన్ని అపహరించి, సాయినగర్లో వదిలివేసి, ద్విచక్ర వాహనాన్ని పాక్షికంగా తీసుకుని ధ్వంసం చేశారు. అదే రోజు రాత్రి గడియకట్ట లోని శంకర్ రెడ్డి ఇంట్లో దొంగతనం చేసి సుమారు 5 తులాల బంగారాన్ని అపహరించారు. ఇంటి యజమానులు వెనక రూములో నిద్రిస్తున్న సమయంలో ముందు రూము తలుపులు పగలగొట్టి బీరువా తెరచి వస్తువులను చిందరవందరగా పడవేసి 5 తులాల బంగారాన్ని అపహరించారు. సుమారు 15 రోజుల క్రితం పాత పాల్వంచ నుంచి బంగారుజాలు వెళ్లే మార్గంలో వరి పొలంలోని విద్యుత్ మోటార్ను చోరీ చేశారు. దీంతో పాత పాల్వంచ ప్రజలు భయాందోళన గురవుతున్నారు. పోలీసు గస్తే పెంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# తాటి సురేష్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా కోమరి కృష్ణ సన్మానం



**సుజాతనగర్, జులై 31 (భద్రాద్రి న్యూస్):** పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ లో గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా తను అమూల్యమైన సేవలందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవితకు బాటలు వేసి నేడు పదవీ విరమణ చేసిన సందర్భముగా మాజీ స్కూల్ చైర్మన్ కోమరి కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపే ఘనంగా సన్మానిం

# సీతారాంపురం రేషన్ షాపుపై పౌరసరఫరాల శాఖ ఆకస్మిక తనిఖీ

**- 128 క్వింటాళ్లు 37 కిలోల బియ్యం వ్యత్యాసం.. డీలర్‌పై కేసు నమోదు, షాపు సీజ్**



**కారేపల్లి, జులై 31(భద్రాద్రి న్యూస్ రాములు ):** సింగరేణి మండలం సీతారాంపురం గ్రామ రేషన్ దుకాణంపై పౌరసరఫరాల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ విజయబాబు ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో రేషన్ బియ్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా 128 క్వింటాళ్లు 37 కిలోల రేషన్ బియ్యం వ్యత్యాసం గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రేషన్ డీలర్ ఈసం కృష్ణపై సంబంధిత నిబంధనల ప్రకారం 6(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేసి, రేషన్ దుకాణాన్ని సీజ్ చేశారు. ప్రజలకు రేషన్ పంపిణీలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు సమీప రేషన్ డీలర్ ఎట్టె నాగేశ్వరరావుకు ఆ దుకాణం తాత్కాలిక అదనపు బాధ్యతలను అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ విజయబాబు మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు ఏమాత్రం తావు ఉండదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం నిల్వలు, పంపిణీలో అవకతవకలకు పాల్పడే డీలర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సివిల్ సప్లై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుండాల మాజీ సర్పంచ్ కొమరం శాంతన్న పిలుపు

**- గుండాల మండల కేంద్రం లో ఆగస్టు 3 తారీకు జరిగే జనరల్ గాడిని మండల ప్రజలు విజయవంతం చేయండి**



**గుండాల జులై 31 భద్రాద్రి న్యూస్:** గుండాల మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీని ఆగస్టు 3 తలపెట్టడం జరిగింది. ఈ జనరల్ భడికి ముఖ్య అది తిధులుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ. వస్తున్నారు భారత దేశంలో పాసిస్తూ విధానాలు ఈ దేశ రాష్ట్ర పాలకులు. అవలంబిస్తున్నారు ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం పౌర సమాజ ప్రశ్నించే గొంతుకల పై దాడులు విద్యావ్యవస్థలో ప్రశ్నాపత్రాలు సోరి. దేవదాయ శాఖలో కానుకల సోరి. రెవిన్యూ శాఖలో భూముల సోరీ. శవాల బూడిది మాయం. ఇలా దేశంలో ప్రజాస్వామ్యం హక్కులు కాలరాయ పడుతున్నాయి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ జనరల్ భడిని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా గుండాల మండల కమిటీ పిలుపునిస్తుంది.

# కామ్రేడ్ పూనేం లింగన్న ఆశయ సాధనకై ఉద్యమించాలి

**- వర్ధంతి సభలలో వక్తల పిలుపు.**



**గుండాల: జూలై 31 భద్రాద్రి న్యూస్**

ఆదివాసి ముద్దుబిడ్డ అజ్ఞాత దళ కమాండర్ పూనం లింగన్న భూమి, బుక్తి,అంతిమంగా ఈ దేశ విముక్తి కోసం జరిగే అ టువంటి పోరాటంలో చురుకైన పాత్ర పోషించిన ప్రతిఘటన పోరాట యోధుడని పేద గిరిజన ప్రజలకు హక్కులు కావాలని పాలకులు ప్రజలపై చేస్తున్నటువంటి దుర్మార్గమైనటువంటి పాలనను ఎండగట్టాలని అందరికీ సమన్యాయం జరగాలని సమ సమాజాన్ని నిర్మించాలని ఉద్యమంలో పని చేస్తూ దళ కమాండర్ స్థాయి నుండి రీజనల్ కమిటీ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ఏజెన్సీ ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి భూమిలేని గిరిజన పేద ప్రజలకు ఫారెస్టు దోపిడిని ఎదిరిస్తూ అనేక కుటుంబాలకు భూమిని సంపాదించి పెట్టేటువంటి దాంట్లో రాజీ పడని పోరాటం చేసినటువంటి నాయకుడు కామ్రేడ్ పూనెం లింగన్న 2019 జూలై 31న రోల్లగడ్డ సమీపంలోని పందిగుట్ట వద్ద తన దళంతో విశ్రాంతి తీసుకొని ఉండగా ఎలాంటి హెచ్చరికలు లేకుండా కామ్రేడ్ లింగన్న దళంపై పోలీసులు ఏకపక్ష కాల్పులు జరిపి లింగన్నను సజీవంగా పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి హత్య చేశారని కామ్రేడ్ లింగన్న హత్య ముమ్మాటికి ప్రభుత్వమే చేసిందని వారు ఖండించారు లింగన్న ఆశయ సాధన కోసం పీడిత ప్రజలందరూ ఏకం కావలసినటువంటి అవసరం ఉందని లింగన్న చూపిన మార్గంలో ప్రయాణించి మరిన్ని ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని రోళ్లగడ్డ సమీపంలోని లింగన్న స్తూపం వద్ద జరిగిన 7వ వర్ధంతి సభలో మాజీ ఎంపీపీ ముక్తి సత్యం గుండాల సర్పంచ్ కోరం సీతారాములు ప్రజలకు పిలుపు ఇచ్చారు

**కాచినపల్లిలో లింగన్న వర్ధంతి**

లింగన్న ఏడవ వర్ధంతిని కాచినపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి అటి కం శేఖర్ జండా ఆవిష్క నుంచి ప్రారంభించారు ఈ సభను ఉద్దేశించి న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు పూనం రంగన్న అళ్ళ పల్లి మండల కార్యదర్శి బట్టు ప్రసాదులు మాట్లాడుతూ 1997 ప్రజా ప్రతిఘటన మాఫియా ముఠా దాడులను వ్యతిరేకిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ దళ సభ్యుడిగా రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన లింగన్న ఆనాటి నుండి అమరత్వం పొందే వరకు రాజ్యం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలను పోరాటాల వైపు ర్యాలీ చేస్తూ ప్రజల హక్కుల కొరకు వారి జీవన విధానం మెరుగుపరచాలని అనేక సందర్భాలలో పోలీస్ దాడులను ఎదుర్కొంటూ ప్రజలను ఐక్యం చేసి ఈ ప్రాంతంలో జరిగినటువంటి పోడుభూమి ఉద్యమంలో తనదైన పాత్రను పోషించి ప్రజలకు భూములు సాధించి పెట్టిన ఘనత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకుడు పూనెం లింగన్నకే దక్కుతుందని ఆయన అమరత్వం భవిష్యత్ తరాలకు బాటలు వేస్తుందని పీడిత ప్రజలు, అయన బాటలో లింగన్న ఆశయ సాధన కోసం బలమైన ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

**జగ్గు తండాలో లింగన్న వర్ధంతి**

గోదావరి లోయ ప్రతిఘటన దళపతి వీర యోధుడు గుండాల మండల గుండె చప్పుడు విప్లవోద్యమ చరిత్రలో చెరగని సంతకం పూనం లింగన్న ఏడో వర్ధంతి సందర్భంగా జగ్గు తండా గ్రామంలో



జరిగిన కార్యక్రమంలో కాచినపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపు ల కిషన్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామమైన రోల్ల గడ్డలో నిరుపేద కుటుంబంలో పూనె శీలక్ష్మయ్య పాపమ్మ దంపతులకు జన్మించిన ముగ్గురు సంతానంలో పెద్దవాడు పూణేం లింగన్న పూవ్వు పుట్టంగానే పరిమళించినట్లు బాల్యం నుండే సామాజిక స్పృహ విప్లవ ప్రగతిశీల భావాలు కలిగి స్థానిక సమస్యలపై అనునిత్యం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ పూణే శీలింగన్న భూమి బుక్తి విముక్తి కోసం ఆదివాసి గుడాలు లంబాడి తండాలు అణగారిన బడుగు బలహీన వర్గాల ప్రజల స్వయం పాలన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి భవిష్యత్తు విప్లవోద్యమాలకు ఊపిరి పోసాడని ఆయన కొనియాడారు అనగారి న వర్గాలకు రాజ్యాధికారం రావాలంటే సాయుధ పోరాటమే మార్గమని వారు తెలుపుతూ కామ్రేడ్ పూణే శీలింగన్నకు విప్లవ జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ, మండల, డివిజన్ జిల్లా, వివిధ ప్రజాసంఘాల నాయకులుగడ్డం లాలయ్య, యాసరపు వెంకన్న, పెంటన్న, పర్సకరవి, ఉపేందర్, ఈసం కృష్ణ, రమేష్, పాయం నాగేశ్వరావు, లాజర్, రమేష్, రామకృష్ణ, వీరన్న, అటికం రమేష్, రామదాసు,శివనాయక్, కృష్ణ, లాలు, మంగీలాల్, రాములు, రమేష్, హేమ, బాషా, సూక్కో తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి.. 40 మందికి ప్రాణదానం!


**- ఉప్పొంగిన గోదావరిలోకి దూకి.. 40 ప్రాణాలను ఒడ్డుకు చేర్చిన చర్ల పోలీసులు**

**- వరద ఉధృతిని లెక్కచేయకుండా సాహసోపేత రక్షణ ఆపరేషన్.. పోలీసుల తెగువకు చర్ల యువత సెల్యూట్**










**చర్ల జులై 31 భద్రాద్రి న్యూస్ :** చర్ల పరిధిలోని వీరాపురం గ్రామం సమీపంలో ఉప్పొంగుతున్న గోదావరి కళ్లముందే ముంచుకొస్తున్న ప్రమాదం చుట్టూ భయానక వరద ప్రవాహం ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని ప్రాణాంతక పరిస్థితి! ఇలాంటి సమయంలో సాధారణంగా ఒక్క అడుగు ముందుకు వేయడానికే జంకుతారు. కానీ చర్ల పోలీసులు మాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రజల ప్రాణాలే తమ ప్రాణాలకంటే ముఖ్యమని భావించి తమ ప్రాణాలను పణంగా పెట్టి గోదావరి వరదలోకి వెళ్లారు. వరదలో చిక్కుకుపోయిన 40 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణదానం చేశారు. ప్రమాదం కళ్లముందు కనిపిస్తున్నా భయం వెన్నాడుతున్నా విధి నిర్వహణలో చూపిన ఈ తెగువ ఇప్పుడు చర్లలో హాట్‌టాపిక్‌గా మారింది.

**వరద బీభత్సం.. పోలీసుల వీరోచిత పోరాటం!**

గోదావరి ఉధృతి అంతకంతకూ పెరుగుతున్న వేళ. వరద ప్రవాహాన్ని ఎదుర్కొంటూ పోలీసులు తెప్పల సహాయంతో నదిని దాటి ప్రమాదంలో చిక్కుకున్న వారి వద్దకు చేరుకున్నారు. ఒక్కొక్కరి ప్రాణాన్ని తమ ప్రాణంలా భావిస్తూ అత్యంత అప్రమత్తంగా రక్షణ చర్యలు చేపట్టారు. ఒక్క తప్పటడుగు పడితే ప్రాణాలకే ముప్పు అయినా వెనక్కి తగ్గలేదు. వరద ప్రవాహం ఎంత ఉగ్రరూపం దాల్చినా ఆపదలో ఉన్న 40 మందిని కాపాడాలనే సంకల్పంతో ముందుకు సాగారు. చివరకు వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చి తమ విధి నిర్వహణకు సరికొత్త అర్థం చెప్పారు.

**చట్టాన్ని కాపాడేవారే కాదు.. ప్రాణాలను కాపాడే రక్షకులు!**

పోలీసులంటే కేవలం నేరాలను అడ్డుకునే వారు కాదని.. ఆపదలో ప్రజలకు అండగా నిలిచి, అవసరమైతే తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టే నిజమైన రక్షకులని చర్ల పోలీసులు మరోసారి నిరూపించారు. వరద ఉధృతి ముందు ప్రాణభయం సహజమే. కానీ ఆ భయాన్ని పక్కనపెట్టి ప్రజలను కాపాడేందుకు ముందడుగు వేసిన పోలీసుల సాహసం అభినందనీయం. తమ కుటుంబాలను, తమ ప్రాణాలను క్షణకాలం పక్కనపెట్టి 40 కుటుంబాల్లో వెలుగులు నిలిపిన పోలీసుల సేవాస్ఫూర్తికి సలాం.

**40 ప్రాణాలు.. పోలీసుల తెగువకు సజీవ సాక్ష్యం!**

వరదలో చిక్కుకున్న వారి కుటుంబాల్లో నెలకొన్న ఆందోళనను తొలగిస్తూ 40 మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడం సాధారణ విషయం కాదని స్థానికులు పేర్కొన్నారు. ప్రాణాలను కాపాడే సమయంలో తమ ప్రాణాలకు ఏమవుతుందో ఆలోచించకుండా ముందుకు వెళ్లిన పోలీసుల ధైర్యం ప్రశంసలకు అతీతమని చర్ల యువత కొనియాడింది.

**పోలీసులంటే ఇలాగే ఉండాలి.. ఆపదలో ప్రజల కోసం ముందుండాలి!**

ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలు భయంతో వణికిపోతే.. వారిలో ధైర్యం నింపుతూ ముందుకు వచ్చేవారే నిజమైన ప్రజా రక్షకులని చర్ల యువత పేర్కొంది. గోదావరి ఉగ్రరూపాన్ని ఎదురించి.. 40 మందికి పునర్జన్మ ఇచ్చిన చర్ల పోలీసుల సాహసానికి హ్యాట్సాఫ్. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసు అధికారులు, సిబ్బందికి చర్ల యువత తరపున హృదయపూర్వక అభినందనలు, ఘనమైన సెల్యూట్ తెలిపింది. వరద వచ్చింది.. భయపెట్టింది.. కానీ పోలీసులు వెనక్కి తగ్గలేదు. ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి.. పోలీసులు ప్రాణాలను కాపాడారు. 40 మంది చిక్కుకున్నారు.. 40 కుటుంబాల్లో మళ్లీ ఆనందం నింపారు. ఇదే అసలైన పోలీసింగ్.. ఇదే ప్రజా సేవ.. ఇదే ఖాకీ ధైర్యం!

# కారేపల్లిలో వైన్ షాపుల సిండికేట్‌పై ఫిర్యాదులు..

**ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ శాఖ సీఐ ప్రశాంతి**




**కారేపల్లి, జులై 31(భద్రాద్రి న్యూస్ రాములు ):** కారేపల్లి మండలంలో వైన్ షాపులు సిండికేట్‌గా వ్యవహరిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ సీఐ ప్రశాంతి, ఎస్సై డి. వసంత కారేపల్లి వైన్ షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన సీఐ ప్రశాంతి, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని స్పష్టం చేశారు. "ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి కూడా అధికంగా వసూలు చేసినా సహించేది లేదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అలాగే, గ్రామాలకు ఆటోల ద్వారా అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తిస్తే అలాంటి వాహనాలను మార్గమధ్యంలోనే నిలిపివేసి స్వాధీనం చేసుకుని, పూర్తి వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇదిలా ఉండగా, గత 40 రోజులుగా కారేపల్లి మండలంలోని 41 గ్రామాలకు ఆటోల ద్వారా మద్యం సరఫరా జరుగుతోందని, కొన్ని వైన్ షాపుల్లో ఒక్కో బాటిల్‌పై రూ.15 నుంచి రూ.20 వరకు ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి, వైన్ షాపుల సిండికేట్‌పై, అక్రమ మద్యం రవాణాపై, అధిక ధరల వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా నిరంతర తనిఖీలు నిర్వహించి, వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని కారేపల్లి ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు.

# వైరా సాయిబాబా మందిరంలో భక్తి పాటల ఆడియో రిలీజ్

**- పాటలను ఆవిష్కరించిన కౌన్సిలర్ మాదినేని సునీత**

**- నేటి సమాజంలో ఆధ్యాత్మికత గీతాలు ఎంతో అవసరం- సునీత మాదినేని**





**వైరా, జులై 31,( భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ 12వ వార్డులో స్థానిక సాయిబాబా మందిరంలో శుక్రవారం చెరుకుపల్లి భక్తి గీతాలు రాగ సాగరం భక్తి పాటలను వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ నేటి సమాజంలో ఆధ్యాత్మికత పాటలు మనుషులకు మానసిక ఆనందాము తో పాటు, సన్మార్గాన్ని సూచిస్తాయని, భక్తులకు ఆనందదాయకమైన ఆలోచనలను పరిశ్రమ చేస్తాయని గత 15 సంవత్సరాలుగా వివిధ రకాల భక్తి పాటలు భక్తి గీతాలు ప్రసరింపజేసి భక్తులను ఆకట్టుకున్న చెరుకుమల్లి వెంకటేశ్వరరావు భక్తి గీతాల ఆడియో మొదటి గీతాన్ని ఆవిష్కరించటం సంతోషిదాయకమని ఆమె తెలిపారు. సాయిబాబా మందిరంలో ప్రతి ముఖ్యమైన మసాలాలో ఆయన భక్తి పాటలతో రసరంజకంగా భక్తులను పరవశింప చేశారని, మొదటి పాటను యూట్యూబ్లో ఉంచారని భక్తులు చానల్ ను ఫాలో అయి వారికి ఇంకా మరిన్ని భక్తి పాటలు పాడేందుకు, ప్రోత్సహించి సహకరించాలని ఆడియో విడుదల చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల అన్నపూర్ణ, చెరుకుమల్లి నిర్మల, గాయకుడు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, డాన్స్ మాస్టర్ పీవీ నటరాజన్, మహేష్ కుమార్, హేమ ప్రసాద్, భక్తి బృందం, భక్తి పరులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనానికి నిధులు కేటాయించాలి**

**- సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాశాల సమస్యలపై క్షేత్రస్థాయి సర్వే**

**కారేపల్లి, జులై 31(భద్రాద్రి న్యూస్ రాములు):** కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. కళాశాలను సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం కళాశాలలో సుమారు 380 మంది విద్యార్థులు, 7 గ్రూపులు, 14 సెక్షన్లు కొనసాగుతున్నప్పటికీ తగినన్ని తరగతి గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్‌లు కూడా ఇరుకు గదుల్లోనే నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని, కనీసం ఆరు అదనపు తరగతి గదులు తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటస్థలం ఉన్నప్పటికీ అది పశువుల మేత స్థలంగా మారిపోయిందని, వెంటనే ప్రహరీ గోడ నిర్మించి కళాశాల ఆవరణను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ భవనం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కిరాయి భవనంలో నడుస్తున్న హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మాణాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పరిపాలన, క్రీడా కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. నిర్వహణ పనులకు బిల్లులు సమర్పించినప్పటికీ మెయింటెనెన్స్ నిధులు విడుదల కాలేదని, విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ప్రభుత్వం ఇప్పటికీ యూనిఫాంలు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్‌బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లి పోలీసుల చాకచక్యం.. నకిలీ బంగారంతో బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలను మోసం చేసిన ముఠా గుట్టురట్టు

**- సీఐ ఎన్. సాగర్, ఎస్ఐ బి. గోపి నేతృత్వంలో ఇద్దరు నిందితుల అరెస్ట్ -**

**- ధరావత్ రాకేష్ పరారీ**

**కారేపల్లి జులై 31(భద్రాద్రి న్యూస్ రాములు ):** ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు ఆభరణాలను అసలైన బంగారంగా నమ్మించి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ లోన్ కంపెనీలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. సీఐ ఎన్. సాగర్ పర్యవేక్షణలో, ఎస్ఐ బి. గోపి ఆధ్వర్యంలో చేపట్టిన సుదీర్ఘ దర్యాప్తులో ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, మరో నిందితుడు ధరావత్ రాకేష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం, నిందితులు రాగితో వివిధ రకాల ఆభరణాలను తయారు చేసి వాటిపై బంగారు పూత వేసి అసలైన బంగారు నగల్లా కనిపించేలా రూపొందించేవారు. అనంతరం ఆ నకిలీ ఆభరణాలను బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు, ప్రైవేట్ గోల్డ్ కొనుగోలు కేంద్రాలను సైతం మోసం చేస్తూ లక్షల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ముంధా డా రాం చందర్, గుగులోత్ సునీల్ కుమార్, ధరావత్ రాకేష్ కలిసి పథకం ప్రకారం మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ముంధా డా రాం చందర్, గుగులోత్ సునీల్ కుమార్‌లను అరెస్టు చేయగా, ధరావత్ రాకేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, నిందితులు 52 తులాల నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి సుమారు రూ.3.90 లక్షల రుణం పొందారు. అనంతరం ఆ ఆభరణాలను విడుదల చేయించేందుకు హైదరాబాద్‌లోని మాన్ గోల్డ్ లోన్ కంపెనీ ప్రతినిధిని సంప్రదించి, అతని ద్వారా మరో రూ.5.80 లక్షలు తీసుకుని మోసానికి పాల్పడి పరారయ్యారు.

బాధితుల ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని సేకరించి దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి ఒక వెర్నా కారు, ఒక సెల్‌ఫోన్, సుమారు రూ.15 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో




కారేపల్లి సీఐ ఎన్. సాగర్, ఎస్ఐ బి. గోపితో పాటు పోలీసు బృందం కీలక పాత్ర పోషించింది. ఈ ముఠా వెనుక మరికొందరు వ్యక్తులు ఉన్నారా? ఇతర జిల్లాల్లో కూడా ఇదే తరహా మోసాలకు పాల్పడ్డారా? నకిలీ బంగారు ఆభరణాల తయారీ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి? అనే అనుమానాస్పద కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసులో మరికొంత మంది ప్రమేయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. నకిలీ బంగారం పేరుతో ప్రజలను, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని కారేపల్లి పోలీసులు హెచ్చరించారు.

# అగ్నికీలల్లో ఫోటోగ్రాఫర్ కుటుంబం సర్వనాశనం!

**- కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ మిగల్లేదు.. భార్యకు తీవ్ర గాయాలు ।**
**కెమెరాలు, కంప్యూటర్లు సహా రూ.15 లక్షల ఆస్తి బుగ్గిపాలు**

**వాజేడు, జూలై 31, భద్రాద్రి న్యూస్** : ఒక్క రాత్రి.. ఒక్కసారిగా ఎగిసిపడిన అగ్నికీలలు ఓ ఫోటోగ్రాఫర్ కుటుంబం జీవితాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. కష్టపడి నిర్మించుకున్న ఇల్లు, కుటుంబాన్ని పోషిస్తున్న జీవనాధారం, ఏళ్లుగా కూడబెట్టుకున్న విలువైన ఫోటోగ్రఫీ పరికరాలు.. అన్నీ కళ్లముందే అగ్నికి ఆహుతయ్యాయి. కట్టుకున్న బట్టలు తప్ప ఇంట్లో ఏమీ మిగలని దయనీయ పరిస్థితి నెలకొంది.మండల కేంద్రం వాజేడులో శుక్రవారం రాత్రి సుమారు 9:50 గంటల సమయంలో చెన్నం రాజు (తండ్రి ముత్తయ్య) ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా, చెన్నం రాజు భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఒకవైపు భార్య ప్రాణాలతో పోరాడుతుండగా.. మరోవైపు కుటుంబానికి నీడనిచ్చిన ఇల్లు, కడుపు నింపిన ఫోటోగ్రఫీ వృత్తి, జీవనోపాధికి ఆధారమైన పరికరాలన్నీ కాలిబూడిద కావడంతో చెన్నం రాజు కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.

**కెమెరాలు కాలిపోయాయి.. కుటుంబం జీవనాధారం బూడిదైంది!**

ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న చెన్నం రాజుకు ఫోటోగ్రఫీయే ప్రధాన జీవనాధారం. అయితే ఈ అగ్నిప్రమాదం ఆయన ఉపాధిపైనే కోలుకోలేని దెబ్బ కొట్టింది. మంటల్లో **Sony NX**200 వీడియో కెమెరా, **Nikon D**7500 **DSLR** కెమెరా, కెమెరా లెన్సులు, ఫ్లాష్‌లు, ఫోటోగ్రఫీ లైట్స్, ట్రైపాడ్లు, కంప్యూటర్, ల్యాప్‌టాప్ పూర్తిగా కాలిపోయాయి. వీటితో పాటు ఫ్రిజ్, కూలర్, బీరువా, ఫర్నిచర్, వంట సామగ్రి, బట్టలు, ఇతర గృహోపకరణాలు సైతం అగ్నికి ఆహుతయ్యాయి.కుటుంబానికి అన్నం పెట్టిన కెమెరాలే బూడిద కావడంతో.. ఇక జీవనం ఎలా సాగించాలన్నదే ప్రశ్నగా మారింది.

**రూ.15 లక్షల నష్టం.. కన్నీళ్లలో కుటుంబం!** ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.15 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించుకున్న ఆస్తి, ఇంటి సామగ్రి, ఉపాధికి అవసరమైన పరికరాలన్నీ ఒక్క రాత్రిలోనే బూడిద కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది. భార్య ఆసుపత్రిలో.. ఇల్లు బూడిదలో.. జీవనాధారం అగ్నికి ఆహుతి.. చేతిలో మాత్రం చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితి. ఈ దృశ్యం స్థానికులను కలచివేస్తోంది.

**ఒకవైపు చికిత్స ఖర్చులు.. మరోవైపు కొత్త జీవితం కోసం పోరాటం!**

భార్యకు వైద్య ఖర్చులు, కాలిపోయిన ఇంటిని తిరిగి నిర్మించుకోవడం, పూర్తిగా ధ్వంసమైన ఫోటోగ్రఫీ పరికరాలను మళ్లీ సమకూర్చుకోవడం.. ఇలా ఒకేసారి ఎన్నో భారాలు కుటుంబంపై పడ్డాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అత్యవసర ఆర్థిక సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. ఫోటోగ్రఫీ పరికరాలు లేకుండా ఉపాధి కొనసాగించడం అసాధ్యమైన పరిస్థితి కావడంతో, ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి జీవనోపాధిని తిరిగి నిలబెట్టుకునేలా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఆదుకోండి సార్.. మా జీవితం బూడిదైంది!**

తమ కుటుంబానికి ఫోటోగ్రఫీ వృత్తే ఏకైక జీవనాధారమని చెన్నం రాజు ఆవేదన వ్యక్తం చేశారు. భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఇల్లు మరియు జీవనోపాధి రెండూ కోల్పోయామని కన్నీటి పర్యంతమయ్యారు. “ఇల్లు పోయింది.. ఉపాధి పోయింది.. భార్య ఆసుపత్రిలో ఉంది.. ఇప్పుడు మా కుటుంబాన్ని ఎలా నిలబెట్టుకోవాలో అర్థం కావడం లేదు” అంటూ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు, మానవతా హృదయాలు ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించి ఈ కుటుంబానికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఒక్క రాత్రి అగ్నిప్రమాదం.. ఓ కుటుంబం భవిష్యత్తే బూడిద!**

అగ్ని ఆర్పేందుకు నీళ్లు సరిపోతాయి.. కానీ ఈ కుటుంబం జీవితంలో మిగిలిన కన్నీళ్లను తుడవడానికి మానవత్వం కావాలి. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు, భార్య వైద్య ఖర్చులకు అండగా నిలిచి, ఫోటోగ్రఫీ వృత్తిని తిరిగి ప్రారంభించుకునేలా సహాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# షేక్ మజీద్ ను పరామర్శించిన సిపిఐ( ఎం) నాయకులు



**వైరా, జులై 31, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పాలడుగు గ్రామంలో శుక్రవారం సిపిఐ( ఎం) పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పార్టీ జిల్లా కార్యదర్శి, నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు లు ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాలడుగు గ్రామ నివాసి, పార్టీ నాయకులు షేక్ మజీద్ ను పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సలహాలు తప్పకుండా పాటించాలని, ఈ సమయంలో తగినంత విశ్రాంతి తీసుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర సుధాకర్, మెరుగు రమణ, ప్రజానాట్యమండలి నాయకులు దేవేందర్, జనవిజ్ఞాన వేదిక నాయకులు మల్లెం పాటి వీరభద్రరావు, వైరా రూరల్ మండల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, వనమా చిన్న సత్యనారాయణ, మల్లెంపాటి ప్రసాద్ రావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, బాజోజి రమణ, షేక్ నాగుల్ పాషా, సిత్తారు నాగరాజు, కారుమంచి జయరాజు, షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రెహనా, షేక్ రోషన్ బేగ్, సుంకర ఉదయ్ భాస్కర్, నాగుల్ మీరా, గుడిమెట్ల వెంకట్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణకు వైరా ప్రతినిధులు

**- శిక్షణ కార్యక్రమం పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి లో కీలక అంశాలు**

**- మున్సిపాలిటీ లో పట్టణ సుందరీకరణ గురించి కీలక అంశాలు**



**వైరా, జూలై 31, (భద్రాద్రి న్యూస్) :** వైరాలు నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ల బృందం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో పాటు పరుగు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, 16వ వార్డ్ కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య, 17వ వార్డు కౌన్సిలర్ భక్తుల సుమతి, 18 వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి, వైరా మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బండారు వెంకటరావు, పాల్గొన్నారు. ఈ శిక్షణ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల విధులు, బాధ్యతలు, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం- 2019, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమృత్, స్వచ్ఛ్ భారత్ మిషన్ వంటి పథకాల అమలు, మున్సిపాలిటీలకు అందే నిధుల వినియోగం, పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టి.కె శ్రీదేవి, జాయింట్ డైరెక్టర్లు మమత, సంధ్య తదితరులు పాల్గొని శిక్షణను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు పట్టణ పాలనలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన తర్ఫీదును పొందారు.””””

# గుడిబండ హైస్కూల్లో ఆట స్థలానికి నూతన హంగులు

**- ఆట స్థలానికి మరమ్మత్తులు చేయించిన రిటైర్డ్ ఎస్ ఐ పులి వెంకటేశ్వర్లు బృందం.**



**కోదాడ, జూలై 31: (భద్రాద్రి న్యూస్):**కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆట స్థలానికి రిటైర్డ్ ఎస్ ఐ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు సొంత నిధులతో మరమ్మత్తులు చేయించి అభివృద్ధి చేశారు. హైస్కూల్ లో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి సరియైన గ్రౌండ్ లేనందున ఆ గ్రౌండ్ లో విద్యార్థులు ఆటలు ఆడటం వలన విద్యార్థులకు గాయాలు అవుతున్నాయని వాట్సాప్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తుమాటి. నాగిరెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రిటైర్డ్ ఎస్ ఐ పులి.వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కడపు. నాగరాజు లు తమ సొంత నగదుతో కబడ్డీ , కోకో గ్రౌండ్లకు సరిపడా మట్టిని తోలించి డోజర్ తో చదును చేయించి విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి అనుకూలమైన గ్రౌండ్లు తయారు చేయించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. పులి. రాజారావు , తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

**కోదాడ, జూలై 31(భద్రాద్రి న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మాదకద్రవ్యాల నియంత్రణపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కోదాడ టౌన్ పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడిలో భారీగా గంజాయి పట్టుబడింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...

తేదీ 30.07.2026 రోజు మధ్యాహ్నం 3:50 గంటల సమయంలో, కోదాడ పట్టణ శివారులోని దుర్గాపురం ఎక్స్ రోడ్ సమీపంలో గల బమ్మం బైపాస్ పక్కన ఉన్న తూములూరి శ్రీనివాసరావు మామిడి తోటలో పోలీసులు దాడి నిర్వహించారు. గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడిన నిందితులను అవిడి రాఘవ (27 సంవత్సరాలు, రజక వృత్తి, గణేష్ నగర్, కోదాడ టౌన్) మరియు పంది వినోద్ (23 సంవత్సరాలు, విద్యార్థి, గాంధీనగర్, కోదాడ టౌన్)గా గుర్తించారు. వారి వద్ద నుండి 2 కిలోల గంజాయి, గంజాయి ప్యాకింగ్ చేసే సామగ్రి, నంబర్ ప్లేట్లు లేని పల్సర్ 220 మోటార్ సైకిల్ (జష్ఘుంంఅం చీశీ: వీణ2ూ13జ్8+జ౧50639) అలాగే ఒక వివో ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల విచారణ మరియు నేర చరిత్ర:

పోలీసులు నిందితులను విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరు జూలై 29న ఆలయాలపురంనకు చెందిన మద్దె రవితేజ (ప్రస్తుతం పరారీలో ఉన్న ూ-1 నిందితుడు) వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు తేలింది. దానిలో కొంత విక్రయించగా, మిగిలిన దాన్ని స్వయంగా వినియోగించుకోవడంతో పాటు చిన్న ప్యాకెట్లుగా మారుస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మద్దె రవితేజ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

పట్టుబడిన నిందితులకు తీవ్రమైన నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ూ-2 అవిడి రాఘవ పై కోదాడ పట్టణంలో నాలుగు గంజాయి కేసులు, చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఒక మర్డర్ కేసు ఉంది. అలాగే ూ-3 పంది వినోద్ పై గతంలో ఒక పోక్సో (గూజూూ) కేసు మరియు ఒక గంజాయి కేసు నమోదై ఉన్నట్లు తేలింది. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

పోలీసుల హెచ్చరిక ఆ విజ్ఞప్తి:

కోదాడ టౌన్ పోలీసులు మాట్లాడుతూ... పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించి, యువత భవిష్యత్తును కాపాడడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోదాడ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

